క్లుప్తంగా

బస్సులను ఆపాలని వినతి



ఆల్విన్‌కాలనీ: సుమిత్రనగర్, రాందేవ్ బస్టాప్ వద్ద బస్సులు ఆగడం లేదని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డిపో మేనేజర్‌కు ఎమ్మెల్యే గాంధీ పంపిన వినతిపత్రాన్ని అందజేశారు. బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వి. తాండవకృష్ణ, జి. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

28న భవిష్యనిధి అదాలత్

మూసాపేట: కూకట్‌పల్లిలోని ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయం ఆధ్వర్యంలో భవిష్యనిధి అదాలత్ నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ వి.వి. డాంగ్లికర్ శుక్రవారం తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు మియాపూర్‌లోని కల్వరి టెంపుల్‌లో, జీఎల్ గ్రూప్ కంపెనీలో, కెపిఎల్‌ఆర్ విజయ్ నగర్ మేడ్చల్‌లో ఉంటుందని పేర్కొన్నారు. ఖాతాదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవడమే కాక సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు.

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ



బాలానగర్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బాలానగర్ పీహెచ్‌సీ సెంటర్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ పద్మావతి, డా. రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యను పరిశీలిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: పాపిరెడ్డినగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాపిరెడ్డినగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. బస్తీలోని బీ బ్లాక్, రోడ్డు నంబర్ 1, 2లో భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనులు, సీ బ్లాక్, రోడ్డు నంబర్ 5లో మంచినీటి కొరత ఏర్పడటంతో శుక్రవారం సంబంధిత అధికారులకు సమస్యను వివరించి ఆ ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి అధికారి సతీష్, రవీందర్ రెడ్డి, చింటూ, బస్తీ నేతలు ఆడెపు ప్రభాకర్, ప్రకాష్, పరసింహ, బాల, రాజేందర్, రమేష్, మనోజ్, సుబ్బారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో సైబర్ హైజీన్ ప్రాక్టీసెస్‌పై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్‌లో సైబర్ సెక్యూరిటీ ఎక్సలెన్స్ సెంటర్, సీడీఏసీ, హైదరాబాద్ సహకారంతో 'సైబర్ హైజీన్ ప్రాక్టీసెస్'పై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ వీసీ, ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ ప్రపంచంలో సురక్షిత, బాధ్యతాయుత వినియోగంపై అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. విశ్వసనీయ వనరుల నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకింగ్ సమాచారం, ఓటీపీలను ఎవరితో పడితే వారితో పంచుకోకూడదని, వైఫై ద్వారా లావాదేవీలు చేయకూడదని సూచించారు.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



ర్యాలీలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు



ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్ తదితరులు

కూకట్‌పల్లి: ఛత్రపతి ధర్మరక్షణ సేన కర్ర వేణుగోపాల చారి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 1 గాంధీ విగ్రహం నుంచి రెమిడీ హాస్పిటల్ వరకు పహల్గామ్ పర్యాటకులపై జరిగిన దాడికి నిరసనగా కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే ఎవరినైనా ఉపేక్షించేది లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం చూడకుండా దేశం కోసం ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సంఘాల ఆధ్వర్యంలో..

బాలానగర్: ప్రతి భారతీయుడు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఫతేనగర్ పైపులైన్ రోడ్డు, రామాలయం కమాన్ వద్ద నుంచి బస్తీ సంఘాల ఆధ్వర్యంలో ఉగ్రదాడికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. 27 మంది భారతీయ పర్యాటకుల ఆత్మశాంతి చేకూరాలని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని పెంచిపోషించే దేశాలకు తగిన గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్, వాసుస్వామి, సోమేష్, నరేందర్ గౌడ్, చిన్న స్వామి, మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, నాగేశ్వరరావు, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్యాండిల్ ర్యాలీ

మోతీనగర్: ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ గురువారం రాత్రి మూసాపేట డివిజన్ మోతీనగర్ చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచంలో భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, అలాంటి ఈ దేశంలో యాత్రికులపై ఉగ్రమూకలు దాడి చేయటం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. అంతకుముందు మృతులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, టింగిల్కర్, నాగరాజు, నాగేశ్వరరావు, చిట్టబోయిన నర్సింగ్‌రావు, వెంకటస్వామి, కె. శ్రీలత, రాజ్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ఆల్విన్‌కాలనీ: పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడిని ఖండిస్తూ వివేకానందనగర్ కాలనీలోని పార్కు నుంచి వివేకానంద విగ్రహం వరకు స్థానిక నాయకులు, ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని మాట్లాడారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. కార్యక్రమంలో గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, రౌతు మోహన్‌రావు, బి. కరుణాకర్‌రావు, కే.వి.రావు, శ్రీధర్ రావు, వి. వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, మాధవరం రఘు, పల్లపు బాబు, మాధవి రెడ్డి, రాధ, లక్ష్మీకాంతమ్మ, శైలజ, అవనిక తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు



ర్యాలీలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు

వరంగల్ సభకు భారీగా తరలాలి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: బీఆర్‌ఎస్ రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపిత కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. భారీ బహిరంగ రజతోత్సవ సభకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల నుంచి పెద్ద ఎత్తున కదలాలన్నారు. బస్సుల రూట్ మ్యాప్ కో ఆర్డినేషన్ కోసం సతీష్ అరోరా, డివిజన్‌ల వారీగా ఓల్డ్ బోయినపల్లి భోగాది దినేష్ నాయుడు, బాలానగర్ టి. వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ మొలుగు తిరుపతిరావు, శ్రీనివాస్, మూసాపేట సర్వేశ్వరరావు, అల్లాపూర్ రావెల్ షా, బాలాజీనగర్ పాతూరి గోపి, కేపీహెచ్‌బీ జన్ను సాయి శ్రీనివాస్, కూకట్‌పల్లి బి. సురేష్ కుమార్, బేగంపేట రాధాకృష్ణలను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కుట్టు మిషన్‌ల పంపిణీ అభినందనీయం

కూకట్‌పల్లి: పేద కుటుంబాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు మిషన్‌లను అందించటం అభినందనీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ చైర్మన్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో సీల్‌వెల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుబ్బారావు సహకారంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మిషన్ల పంపిణీ కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో తప్పకుండా స్థలాన్ని కేటాయించి మహిళలకు భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బోడ్ల గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కబిన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆపరేషన్‌కు 2 లక్షల ఆర్థికసాయం

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్, రాణాప్రతాప్ నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ యువనేత శివ తన కుమారుడికి లివర్ ఆపరేషన్ నిమిత్తం ఎమ్మెల్యే కృష్ణారావును సంప్రదించాడు. దీంతో ఎమ్మెల్యే శుక్రవారం రూ.2 లక్షల ఆర్థికసాయం అందజేశారు.



కుట్టు మిషన్ల పంపిణీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుమారస్వామి తదితరులు



ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఐ విజన్ సెంటర్‌లో కంటి పరీక్షలు చేయించుకోవాలి



ఐ విజన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మోతీనగర్: మోతీనగర్‌లోని లయన్స్‌క్లబ్ బంజారా హిల్స్ సౌజన్యంతో పాండురంగారావు నగర్ పార్కు వద్ద సాధూరాం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఐ విజన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆ సెంటర్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు ప్రారంభించి మాట్లాడారు. కంటి శిబిరం మోతీనగర్, పాండురంగరావు నగర్ పార్కు వద్ద ప్రతి నెల 2, 4 శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని తెలిపారు. సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు నిర్వాహకులు చేయిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ ప్రేమ్‌కుమార్, సాధూరాం హాస్పిటల్ చైర్మన్ హరీష్ సహాని, సెక్రటరీ కిషోర్‌చాపియా, లయన్స్ క్లబ్ మెంబర్లు టీవీ సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కేవీఎస్ హ్యాండ్‌బాల్ టోర్నీ

రాయదుర్గం: కేంద్రీయ విద్యాలయ సమితి రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ ముగిసింది. కేంద్రీయవిద్యాలయ గచ్చిబౌలి ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్రీయ విద్యాలయ గచ్చిబౌలి ప్రిన్సిపల్ జితేంద్రకుమార్ అండర్-17 బాలికల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయలో చదువుతోపాటు క్రీడలు, సేవా రంగాలలో విద్యార్థులు రాణించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. పోటీలలో విజేతగా కేంద్రీయ విద్యాలయ గోల్కొండ జట్టు, రన్నరప్‌గా కేంద్రీయ విద్యాలయ పికెట్ జట్టు, మూడవ స్థానాన్ని కేంద్రీయ విద్యాలయ తిరుమలగిరి నిలిచింది. మొదటి మూడు స్థానాలలో నిలిచిన జట్లకు మెడల్స్, సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ జితేంద్రకుమార్ అందించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కోచ్, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏఐతో కచ్చితమైన నిర్ధారణ లభిస్తుంది

రాయదుర్గం: వైద్యరంగంలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ నిర్ధారణ పద్ధతులు అత్యంత కచ్చితత్వాన్ని అందిస్తాయని స్మైలైన్ డెంటల్ ఆస్పత్రుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ వెల్లడించారు. గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో స్మైలైన్ డెంటల్ ఆస్పత్రి మూడవ బ్రాంచ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సీఈఆర్‌ఈసీ సిస్టమ్ ద్వారా అదే రోజు క్రౌన్‌లను ఏర్పాటు చేయవచ్చన్నారు. లేజర్ డెంటిస్ట్రీ తక్కువ నొప్పితో స్వల్ప శస్త్రచికిత్సకు మార్గం సుగమం చేస్తుందన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట చౌరస్తాలో మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆటోలకు సభ స్టిక్కర్లను అతికించి ప్రచారం నిర్వహించారు. మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఆచరణ సాధ్యంకానీ హామీలతో కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సభకు ప్రజలు పెద్ద ఎత్తున కదలాలన్నారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి వ్యవసాయ కూరగాయల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, మక్కాల అశోక్, ఖాదీర్, మీరాజ్, వెంకటయ్య, ఆంజనేయులు, రాజు, గణేష్, సంపత్, బబ్లు, అమీర్, రవి, ధన్‌రాజు, దశరథ, దేవేందర్, హాబీబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆటోకు స్టిక్కర్ వేస్తున్న నర్సింగ్‌రావు తదితరులు

పైపులైన్ పనులు పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎస్‌టీపీ ప్లాంట్‌కు సంబంధించిన పైపులైన్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 7వ ఫేజ్, ఇందు అపార్టుమెంట్ పరిసర ప్రాంతాల్లో ఎస్‌టీపీ ప్లాంట్‌కు సంబంధించిన పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వాటర్‌వర్క్స్ సివిల్ కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాలు అంతంతే ..
ఆర్థికపుష్టి ఎలా..?

నందర్శకులు, కొనుగోలుదారులు వచ్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలంటున్న మహిళా సంఘాలు

ఇదీ ఇందిరా మహిళాశక్తి బజార్ పరిస్థితి..!



మాదాపూర్‌లోని ఇందిరా మహిళాశక్తి బజార్ ప్రధాన ద్వారం









స్టాల్స్‌లో ఆకట్టుకుంటున్న ఉత్పత్తులు

మాదాపూర్: ఇందిరా మహిళాశక్తి బజార్‌లో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పూర్తిస్థాయిలో పనులు పూర్తి కాకుండానే మహిళలకు స్టాల్స్‌ను కేటాయించారు. దీంతో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇప్పుడిప్పుడే సందర్శకులను ఆకర్షించేందుకు గోడలపై పెయింటింగ్స్, వాటర్ ఫౌంటేన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందుబాటులోకి రాకపోవడంతో అమ్మకాలు మందగించాయి. ఐటీ నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి బజార్‌లో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులతో స్టాల్స్ నిర్వహిస్తున్నారు. కానీ అమ్మకాలు మాత్రం ఆశించిన మేర జరగడం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టాల్స్‌లో అగరబత్తీలు, ఉలెన్ ఉత్పత్తులు, చీరలు, జ్యూట్‌బ్యాగ్స్, ఇత్తడి, చెక్క వస్తువులు అందుబాటులో ఉంచారు. అలాగే చిరుధాన్యాలు, పిండి వంటలు, సాంప్రదాయ దుస్తులు సందర్శకులకు అందుబాటులో ఉంచారు. కేవలం శని, ఆది వారాలలో మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. అమ్మకాలు పెరగాలంటే ప్రచారంతో బాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ
- లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ఆల్విన్‌కాలనీ: అర్హులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రూ.24.16 లక్షల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, కోనేరు ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, మారెళ్ల శ్రీనివాస్, ధాత్రిగౌడ్, చంద్రారెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్‌లు